సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 323 పేజీలు: 6 బుధవారం 9-4-2025 వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606




# జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తిచేయండి!

- వచ్చే నాలుగేళ్లు పూర్తిగా విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి
- ఆగస్టులో విద్యామంత్రుల కాంక్లేవ్ కు విస్తృత ఏర్పాట్లు
- మే నెలాఖరుకు పూర్తిస్థాయి వివరాలతో డ్యాష్ బోర్డు సిద్ధంచేయండి
- మెగా డిఎస్సీపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమీక్ష

అమరావతి: విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డిఎస్సీ, ఎస్ఎస్ సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్లు విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని అన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డిఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ ఎస్ సి, ఇంటర్ ఫలితాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ

మిగతా 2లో

# ఆ రాక్షసులకు ఉరే సరి



రియాజ్ భత్కల్ యాసీన్ భత్కల్ అసదుల్లా అక్తర్ జకీ ఉర్ రెహ్మాన్ తెహసీన్ అక్తర్ ఎజాజ్ షేక్

## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో హైకోర్టు చరిత్రాత్మక తీర్పు

- ఎన్ఐఏ కోర్టు తీర్పును ధ్రువీకరించిన ద్విసభ్య ధర్మాసనం
- ముద్దాయిల క్రిమినల్ అప్పీల్ పిటిషన్లు డిస్మిస్
- ఒకేసారి ఐదుగురికి ఉరి శిక్ష విధించడం ఇదే తొలిసారి

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురు ఉగ్రవాదులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు వేసిన ఉరి శిక్షను హైకోర్టు సమర్థించడం తెలిసిందే. అయితే ఓ కేసులో నిందితులందరికీ ఉరి శిక్ష పడటం, కింది కోర్టు తీర్పును హైకోర్టు యథాతథంగా సమర్థించడం తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులుగా ఉండగా.. ప్రధాన సూత్రధారి రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. మిగతా ఐదుగురికి ఉరి శిక్షను ఉన్నత న్యాయస్థానం ఖరారు చేసింది. దేశంలో ఇండియన్ ముజాహిదీన్ (ఐఎం) ఉగ్రవాద సంస్థ పాల్పడిన ఘాతుకాలకు సంబంధించి విచారణ పూర్తై, కింది కోర్టులో శిక్షపడి, దాన్ని హైకోర్టు ఖరారు చేసిన తొలి కేసు ఇదే కావడం గమనార్హం. పాకిస్తాన్‌లో తలదాచుకున్న రియాజ్ భత్కల్ ఆదేశాల మేరకు జర్గిగిన ఈ ఆపరేషన్‌లో అతడి సోదరుడు మహ్మద్ అహ్మద్ సిద్ధిబప్ప అలియాస్ యాసీన్ భత్కల్‌తో పాటు అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డీ, జియా ఉర్ రెహ్మాన్ అలియాస్ వకాస్

- మిగతా 2వ పేజీలో

# భారీ సంస్థాగత మార్పులు

- భావి కార్యాచరణపై సీడబ్ల్యూసీ చర్చ
- నేడు ఏఐసీసీ కీలక భేటీ

అహ్మదాబాద్: పార్టీలో భారీ సంస్థాగత మార్పులను లక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ మేధోమథనానికి సిద్ధమైంది. నేడు జరగబోయే ఏఐసీసీ సమావేశానికి సన్నాహక సమావేశంగా విస్తృతస్థాయి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) భేటీని పార్టీ మంగళవారం అహ్మదాబాద్‌లో నిర్వహించింది. ఈ ఏడాది అక్టోబర్ 31న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వద జయంతిని పురస్కరించుకుని ' జెండాపట్టుకుని



2లో

# బిహార్‌ను మించి భయోత్పాతం: వైఎస్ జగన్

- ముఖ్యమంత్రి చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం
- ఒక్క రామగిరిలోనే కాదు.. రాష్ట్రం మొత్తం రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారు
- పోలీసులను వాచ్‌మెన్ల కంటే హీనంగా వాడుకుంటున్నారు

2లో



# వచ్చే నాలుగేళ్లు పూర్తిగా విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి



- ఆగస్టులో విద్యామంత్రుల కాంక్లేవ్ కు విస్తృత ఏర్పాట్లు
- మే నెలాఖరుకు పూర్తిస్థాయి వివరాలతో డ్యాష్ బోర్డు సిద్ధంచేయండి
- మెగా డిఎస్సీపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమీక్ష

అమరావతి : విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డిఎస్సీ, ఎస్ఎస్ సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్లు విద్యాప్రమాణాల మెరుగుదలపైనే


# 'రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు'



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై మరోసారి మండిపడ్డారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్.' రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు. ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే. చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు.



2లో

# చైనాపై మరో 50%

- అన్నంత పనీ చేసిన ట్రంప్
- డెడ్‌లైన్ ముగుస్తూనే బాదుడు
- మొత్తం సుంకాలు 104 శాతం
- నేటినుంచే అమల్లోకి: వైట్‌హౌస్
- అంతకంతా ప్రతీకారం: చైనా

# చైనాపై 50%


బీజింగ్/వాషింగ్టన్: ట్రంప్ అన్నంత పనీ చేశారు. చైనాపై మరో 50 శాతం అదనపు సుంకాలు విధించారు. అమెరికాపై చైనా 34 శాతం ప్రతీకార సుంకాలపై సోమవారం ఆయన మండిపడటం, మంగళవారం మధ్యాహ్నం లోపు వాటిని వెనక్కు తీసుకోవాలని అల్టిమేటం జారీ చేయడం తెలిసిందే. ఆ హెచ్చరికలను డ్రాగన్ దేశం బేఖాతరు చేసింది. బెదిరింపులకు జడిసేది లేదని కుండబద్దలు కొట్టింది. "మా విషయంలో అమెరికా తప్పులపై తప్పులు చేస్తోంది. ఈ బ్లాక్‌మెయిలింగ్‌కు లొంగే ప్రసక్తే లేదు. చివరిదాకా పోరాడి తీరతాం. మా ప్రయోజనాల పరిరక్షణకు ఎందాకైనా వెళ్తాం. 50 శాతం టారిఫ్‌లు విధిస్తే మావైపు నుంచీ అంతకంతా ప్రతీకార చర్యలుంటాయి" అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ మంగళవారం ప్రకటించారు. వాణిజ్య, టారిఫ్ యుద్ధాల్లో విజేతలంటూ ఎవరూ ఉండరని హితవు పలికారు. అయినా చైనా ఈ విషయమై తమతో చర్చలకు వస్తుందని ఎదురు చూస్తున్నట్టు ట్రంప్ చెప్పుకొచ్చారు. "వాళ్లు ఏదో ఒక ఒప్పందానికి రావాలనే ఆశ పడుతున్నారు. కానీ ఎక్కణ్నుంచి మొదలు పెట్టాలా అని సతమతమవుతున్నారు" అన్నారు. కానీ మంగళవారం డెడ్‌లైన్ ముగిసినా చైనా నుంచి అలాంటి సూచనలేవీ రాకపోవడంతో వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లెవిట్ మీడియా ముందుకొచ్చారు. "చైనాపై 50 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నాం. ఈ నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుంది" అని ప్రకటించారు! దాంతో అగ్ర రాజ్యాల టారిఫ్ పోరు ముదురు పాకాన పడింది. చైనాపై మార్చిలోనే అమెరికా 20 శాతం సుంకాలు విధించడం, గత వారమే ట్రంప్ మరో 34 శాతం బాదడం తెలిసిందే. తాజా 50 శాతంతో కలిపి చైనాపై అమెరికా మొత్తం సుంకాలు ఏకంగా 104 శాతానికి చేరాయి! టారిఫ్‌లపై చైనాతో చర్చలకు చాన్సే లేదని సోమవారమే ట్రంప్ బెదిరించిన నేపథ్యంలో రెండు దేశాల మధ్య పూర్తిస్థాయి వాణిజ్య యుద్ధం తప్పేలా లేదు.

**ఈయూ ప్రతీకార సుంకాలు 25 శాతం**

బెల్జియం: అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు యూరోపియన్ కమిషన్ సోమవారం ప్రకటించింది. కొన్ని వస్తువులపై మే 16 నుంచి, మరికొన్నింటిపై డిసెంబర్ 1 నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని పేర్కొంది. ప్రపంచ దేశాలపై ట్రంప్ ఇటీవల విధించిన టారిఫ్‌ల అమలులో ఆలస్యం, డెడ్‌లైన్ పొడిగింపు వంటివేమీ ఉండబోవని లెవిట్ కుండబద్దలు కొట్టారు. భారత్‌తో పాటు 70పై చిలుకు దేశాలపై ఏప్రిల్ 2న ట్రంప్ ఎడాపెడా అదనపు సుంకాలు విధించడం తెలిసిందే. అవి ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. దాంతో భారత్‌పై 26 శాతం సుంకాలతో పాటు ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌లు కూడా బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) నుంచే అమల్లోకి రానున్నాయి. "ట్రంప్ టారిఫ్‌లు పని చేస్తున్నాయి. ఈ విషయమై అమెరికాతో చర్చల కోసం 70కి పైగా దేశాలు ఇప్పటికే ముందుకొచ్చాయి" అని లెవిట్ చెప్పుకొచ్చారు. అయితే అమెరికాకు లాభదాయకంగా ఉంటేనే ఏ చర్చలైనా ఫలిస్తాయని ఆమె స్పష్టం చేశారు.

# జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తిచేయండి!

(మొదటి పేజీ తరువాయి)



ప్రసార మాధ్యమాలతోపాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్‌లో కూడా ఫలితాలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు లీప్ యాప్ ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడదని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కెజిబివిల్లో టీచర్ల బదిలీలు పూర్తిచేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ అకాడమీ, ఆర్కివ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్ ను తొలుత 9వతరగతి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జిఓ నెం.117కు ప్రత్యామ్నాయ జిఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారదర్శక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిహార్‌ను మించి భయోత్పాతం: వైఎస్ జగన్



అనంతపురం: 'రాష్ట్రం మొత్తం రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారు.. సూపర్ సిక్స్ హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తుండటంతో.. రెడ్‌బుక్ పాలనతో దాడులు కొనసాగిస్తున్నారు. పోలీసులను ఉపయోగించుకుని రాష్ట్రవ్యాప్తంగా తెగబడుతున్న దౌర్జన్య కాండను ప్రజలంతా చూస్తున్నారు. కచ్చితంగా దీనికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి..' అని వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%) అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(%ూ జీుస్త్రుఱ వీశీష్ణుఱ =వం౦ఎ%) హెచ్చరించారు. గత నెల 30వ తేదీన టీడీపీ గూండాల పాశవిక దాడిలో మృతిచెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పరామర్శించిన అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గంలో ఈ ఘటన ఎందుకు జరిగింది? రాష్ట్రంలో పరిస్థితులు ఇలా ఎందుకు ఉన్నాయి..? అనేది ఇవాళ ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. భర్తను కోల్పోయిన లింగమయ్య భార్య దిక్కు తోచక తల్లడిల్లిపోతోంది. గతంలో బిహార్ గురించి మాట్లాడుకునేవారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పరువును చంద్రబాబు రోడ్డున పడేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా దిగజారాయి. ఇటీవల 57 చోట్ల స్థానిక సంస్థలకు ఉప ఎన్నికలు జరిగితే ఏడు చోట్ల చంద్రబాబు పార్టీ గెలిచే పరిస్థితి లేదని గ్రహించడంతో పోస్ట్‌పోన్ చేయించారు. అనివార్యం కావడంతో 50 చోట్ల ఎన్నికలు జరిగాయి. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభ పెట్టినా.. 39 చోట్ల వైఎస్సార్‌సీపీ గెలిచింది. అసలు ఆ 57 చోట్ల చంద్రబాబుకు సంఖ్యా బలమే లేదు. అక్కడ గెలిచిన వారంతా వైఎస్సార్‌సీపీ సభ్యులే. మా పార్టీ గుర్తు మీద గెలుపొందిన వారే. చంద్రబాబు తమకు ఏమాత్రం సంఖ్యా బలం లేదని తెలిసి కూడా భయపెడుతూ, పోలీసులను తన దగ్గర పనిచేసే వాచ్‌మెన్‌ల కంటే కూడా హీనంగా వాడుకుంటూ దిగజారిన రాజకీయాలు చేస్తున్నారు.

**ఒక ఎంపీపీ పోతే ఏమవుతుంది బాబూ?**

చంద్రబాబు ఇవాళ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి! ఒకచోట ఎంపీపీ పోతే ఏమవుతుంది? ఒకచోట జెడ్పీ చైర్మన్, ఉప సర్పంచ్ పదవి పోతే ఏమవుతుంది? ఆయన సీఎం కాబట్టి.. అధికారంలో ఉన్నారు కాబట్టి.. బలం లేకపోయినా.. తాను ముఖ్యమంత్రినన్న అహంకారంతో ఏ పదవైనా తమకే దక్కాలనే దురుద్దేశంతో రామగిరి మండలంలో పది మంది ఎంపీటీసీలు ఉంటే వైఎస్సార్‌సీపీకి చెందిన 9 మంది సభ్యులు గెలిచారు. కేవలం ఒకటి మాత్రమే టీడీపీది. మరి ఇక్కడ ఎంపీపీ పదవికి నోటిఫికేషన్ జారీ అయితే 9 మంది సభ్యులున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పదవి దక్కాలా? లేక ఒకే ఒక సభ్యుడున్న టీడీపీకి రావాలా? తొమ్మిది మంది సభ్యులు చంద్రబాబు ప్రలోభాలకు వ్యతిరేకంగా కోర్టుకెళ్లి తమకు ప్రాణహాని ఉందని, ఎంపీపీ పదవికి పోటీ చేయాలంటే పోలీసు రక్షణ కల్పించాలని కోరారు.

# కొనసాగుతున్న అల్పపీడనం

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రాబోయే 24 గంటల్లో ఇది ఉత్తర వాయవ్య దిశగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత ఉత్తర, ఈశాన్య దిశగా తిరిగి దిశ మార్చుకుని మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనపడనున్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో పలుచోట్ల అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, ఏలూరు జిల్లా పోలవరం, వేలేరుపాడు మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే మంగళవారం నంద్యాల జిల్లా దొర్నిపాడు, వైఎస్సార్ జిల్లా మద్దూరులో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 25 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# భారీ సంస్థాగత మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపించిన మన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్' పేరిట సీడబ్ల్యూసీ ఒక తీర్మానాన్ని చేసి ఆమోదించింది. తీర్మానం, సీడబ్ల్యూసీ భేటీ వివరాలను తర్వాత పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలకు అత్యధిక అధికారాలు కట్టబెట్టడం, పార్టీ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారికి 50 శాతానికి మించి ప్రాధాన్యత కల్పించడం వంటి నిర్ణయాలను అమలుచేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీ పదవుల్లో 50 శాతానికి పైగా పదవులను మహిళలు, యువతకు కట్టబెట్టాలని పార్టీ యోచిస్తోంది. నేడు అహ్మదాబాద్‌లో సబర్మతీ నదీ తీరంలో సబర్మతీ ఆశ్రమం, కోచ్‌రబ్ ఆశ్రమాల మధ్యలోని ప్రాంతంలో ఏఐసీసీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. " న్యాయపథ్: సంకల్ప్, సమర్పణ్, సంఘర్‌ఈష్' ఇతివృత్తంతో సమావేశాన్ని చేపట్టనున్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మెమోరియల్ భవంతిలో జరిగిన సీడబ్ల్యూసీ భేటీలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తంచేశారు. " సర్దార్ పటేల్ వారసత్వ ఘనతను కాంగ్రెస్ కొనసాగిస్తోంది. ఆయన మన మనసుల్లో ఉన్నారు. మన ఆలోచనల్లో ఉన్నారు. మనం ఆయన ఘన వారసత్వాన్ని ముందుకు తీసుకెళు _న్నాం.

# వచ్చే నాలుగేళ్లు పూర్తిగా విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించాలని అన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డిఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ ఎస్ సి, ఇంటర్ ఫలితాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ ప్రసార మాధ్యమాలతోపాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్ లో కూడా ఫలితాలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు లీప్ యాప్ ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడదని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కెజిబివిల్లో టీచర్ల బదిలీలు పూర్తిచేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు.అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ అకాడమీ, ఆర్కివ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్ ను తొలుత 9వతరగతి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జిఓ నెం.117కు ప్రత్యామ్నాయ జిఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారదర్శక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు'


(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ ను కాపాడేందుకే కేటీఆర్ బీఆర్ఎస్ ను బరిలో దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నరు. హెచ్ సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా?, రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ సర్కార్ కాదు. భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధమైతే హెచ్‌సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం' అని ధ్వజమెత్తారు బండి సంజయ్.

# ఆ రాక్షసులకు ఉరే సరి

(మొదటి పేజీ తరువాయి)

(పాకి స్తానీ), మహ్మద్ తెహసీన్ అక్తర్ అలియాస్ మోను, ఎజాజ్ షేక్ పాల్గొన్నారు. పేలుళ్లపై దర్యాప్తు చేపట్టిన ఎన్ఐఏ దేశంలోని వేర్వే రు ప్రాంతాల్లో వీరిని అదుపులోకి తీసుకుంది. వివిధ కేసులకు సంబంధించి కొంతకాలం ముంబై, పుణే జైళ్లలో ఉన్న ఈ ఐదుగురూ ప్రస్తుతం తిహార్ జైల్లో విచారణ ఖైదీలుగా ఉన్నారు. ఎజాజ్ షేక్‌ను 2013 సెప్టెంబర్ 6న ఉత్తరప్రదేశ్ పశ్చిమ ప్రాంతమైన సహరంగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నట్లు ఎన్ఐఏ రికార్డుల్లో పేర్కొంది. యాసీన్, హడ్డీలు 2013 ఆగస్టు 29న బిహార్‌లోని రక్సుల్ ప్రాంతంలో దొరికారని తెలిపింది. జియా ఉర్ రెహ్మాన్‌ను రాజస్తాన్‌లోని అజ్మీర్ రైల్వేస్టేషన్‌లో 2014 మార్చ్ 22న, తెహసీన్ అక్తర్‌ను పశ్చిమ బెంగాల్‌లోని కాఖర్బ్హిత ప్రాంతంలో 2014 మార్చి 25న పట్టుకున్నట్లు పేర్కొంది. యాసీన్ అరెస్టు తర్వాత ఎజాజ్ షేక్‌కు దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ళలో పాత్ర ఉన్నట్లు తేలింది. కాగా వీరందరినీ వేర్వేరు సమయాల్లో ఎన్ఐఏ హైదరాబాద్‌కు తీసుకువచ్చి అరెస్టు చేసింది. 2013 ఫిబ్రవరి 21న తొలుత దిల్‌సుఖ్‌నగర్‌లోని 107 బస్టాప్ వద్ద , తర్వాత ఏ%-%1 మిర్చి సెంటర్ వద్ద కొన్ని సెకన్ల తేడాతో జరిగిన పేలుళ్లలో ఓ గర్భస్థ శిశువు సహా 18 మంది మరణించగా.. 131 మంది క్షతగాత్రులయ్యారు. మొదటిది సాయంత్రం 6 గంటల 58 నిమిషాల 38 సెకండ్లకు పేలగా, రెండోది 6 గంటల 58 నిమిషాల 44 సెకండ్లకు పేలింది. హైదరాబాద్‌లోని మలక్‌పేట, అప్పటి సైబరాబాద్, ఇప్పటి రాచకొండ కమిషనరేట్‌లోని సరూర్‌నగర్ ఠాణాల్లో నమోదైన ఈ కేసులు దర్యాప్తు నిమిత్తం ఎన్ఐఏకు బదిలీ అయ్యాయి. దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్లకు సంబంధించి సాంకేతికంగా రెండు కేసులు నమోదైనప్పటికీ ఒకే ఘటన కింద పరిగణనలోకి తీసుకున్నారు. నగరంలో 1990ల నుంచీ ఉగ్రవాద ఛాయలు ఉండటంతో అనేక కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ఏ కేసులోనూ ఎవరికీ ఉరి శిక్ష పడిన దాఖలాలు లేవు. అలాగే ఒకే ఉదంతానికి సంబంధించి మొత్తం దోషులందరికీ ఉరి శిక్షలు వేసిన కేసులు కూడా లేవు.





సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
4
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 8-4-2025



## గంజాయి పై అక్రమ రవాణా పై డ్రోన్ నిఘా

### నర్సీపట్నం సీఐ రేవతమ్మ

గొలుగొండ అస్త్రం ప్రతినిధి: గొలుగొండ మండలం నుంచి నర్సీపట్నం మధ్య అటవీ మార్గానికి ఇరువైపులా డ్రోన్ కెమెరా ద్వారా గంజాయి అక్రమ రవాణాపై నర్సీపట్నం సీఐ రేవతమ్మ రెక్కీ నిర్వహించారు.జోగుంపేట మీదుగాచిట్టింపాడు,డొంకాడ,జిల్లేడుపూడి వంటి మారుమూల ఉన్న జీడి మామిడి తోటలలో డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిఘా చేపట్టారు. గొలుగొండ మండలం అటవీ మార్గమైన ఆరెళ్ళ అడవిలో వాహనాలను తనిఖీ చేపట్టారు.దీని ద్వారా గంజాయి అక్రమ రవాణా అరికట్టవచ్చుని సిఐ రేవతమ్మ తెలిపారు.

## గంజాయితో ముగ్గురు వ్యక్తుల అరెస్టు

### సీఐ ఎల్ రేవతమ్మ




నాతవరం ఆస్త్రం ప్రతినిధి : నాచవరం మండలం తాండవ జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు నర్సీపట్నం నుంచి తుని వెళ్లే ఆర్టీసీ బస్సులో గంజాయి తరలిస్తూ ఉండగా పోలీస్ యూనిఫారంలో ఉన్న పోలీసులను చూసి ముగ్గురు ముద్దాయిలు పారిపోతుండగా ఎస్సై సిహెచ్ భీమరాజు వారు సిబ్బంది సహాయంతో అరెస్టు చేసి వారి వద్ద నుండి 6 కేజీలు గంజాయి. రెండు స్మార్ట్ మొబైల్స్. ఓనర్స్ మధ్యవర్తన మధ్య సమక్షంలో స్వాధీన పరుచుకోవడం అయినది ముద్దాయి లు ఒకటి షేక్ తాజిద్దిన్. రెండు ఎస్ కే ఆలీ గుంటూరు. మూడు సోనా సోము నాతవరం అరెస్టు చేసి నట్టు తెలిపారు

## నీటి కుంటలను పరిశీలించిన డ్వామా పిడి



అనంతగిరి,అస్త్రం ప్రతినిధి : మండలంలోని కొండిబ గ్రామ పంచాయతీ టైడా గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ డ్వామా పీడీ విద్యాసాగర్ రావు ఎంపీడీవో ఏవివి కుమార్ తో కలిసి మంగళవారం ఫార్మ్ పాండ్ పనులు తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవోతో కలిసి ఫార్మపాండ్ వద్ద మొక్కలు నాటారు. ఫారం ఫండ్ ద్వారా ఉద్యాన పంటల సాగులో నీటి కొరతను పరిష్కరించడానికి, నీటి లభ్యతను పెంచడానికి, పంట దిగుబడిని మెరుగుపరచడానికి, మరియు నీటి నిల్వ కోసం ఫామ్ పాండ్‌లను సృష్టించే ఖర్చును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జూన్ 30 నాటికీ అన్ని గ్రామపంచాయతిలో 25 ఫార్మ్ పాండ్స్ (నీటి కుంట) చెప్పునమొత్తం 600 (నీటి కుంట) పూర్తి చెయ్యాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు.కార్యక్రమంలోఏపీడి పవన్ కుమార్,ఏపి ఓ లు అర్జున్, సన్యాసినాయుడు,టెక్నికల్ అసిస్టెంట్ ప్రేమ్చుంద్, ఫీల్డ్ అసిస్టెంట్లు లవకుశ, భవాని శంకర్, పలువురు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు

## చోడవరంలో త్వరలో అన్నా క్యాంటీన్.. ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



చోడవరం అస్త్రం ప్రతినిధి : రాష్ట్రంలోను, చోడవరం నియోజకవర్గంలోను కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు అభిప్రాయం వ్యక్తపరిచారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి పనుల్లో సమతుల్యత పాటిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి సంక్షేమాన్ని బిజెపి, జనసేన, టిడిపి కూటమి నాయకుల సహకారంతో ఎంత భారమైనను భరించి, సంక్షేమ అభివృద్ధి పనులను సమన్వయంతో చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మూడు కస్తూరిబా పాఠశాలల భవనాలకు రూ. 4.80 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. బి.ఎన్.రహదారి ని సుమారూ రూ. 78 కోట్లుతో రివైజ్ చేసి, రోలుగుంట మండలం నుండి రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలియజేసారు. చోడవరంలో అసంపూర్తిగా ఉన్న తహసిల్దార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాలను రూ. 1.60 కోట్లు తో పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం కొత్తగా 63 అన్నా క్యాంటీన్లను మంజూరు చేసిందని, వాటిలో చోడవరం నియోజకవర్గంలో ఒకటి ఏర్పాటు చేస్తామన్నారు. గోతులమయమైన రహదారుల వలన ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గవరవరం - చోడవరం, వెంకన్నపాలెం - సబ్బవరం, వడ్డాది - గంధవరం తదితర రహదారి పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందర్ప రమణమూర్తి, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, జి.కోటేశ్వరరావు, మజ్జి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం డైరెక్షన్లో పనిచేస్తున్న పోలీసులందరి బట్టలు ఊడదీసి బజార్లో నిలబెడతా.!

### మాజీ సీఎం జగన్



శ్రీ సత్య సాయి జిల్లా ఆస్త్రం బ్యూరో : ఏపీలో ఉన్నామా? బీహార్లో ఉన్నామా? రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోంది.లా అండ్ ఆర్డర్ దిగజారింది.ఏపీ పరువును సీఎం చంద్రబాబు రోడ్డున పడేశారు.. స్థానిక సంస్థల్లో బలం లేకపోయినా అన్ని పదవులు తనకే కావాలని ముఖ్యమంత్రి ఆరాటపడుతున్నారు.." అంటూ వైసీపీ నేత జగన్ మండిపడ్డారు. అనంతపురం జిల్లా పాపిరెడ్డిపల్లిలో ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున తామున్నామని, ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్ పోలీసులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చంద్రబాబు మెప్పుకోసం పోలీసులు పని చేస్తున్నారని తప్పుబట్టారు. "టోపీ మీద ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా. చంద్రబాబుకు వాచ్ మెన్లుగా పని చేస్తున్న పోలీసులకు చెప్తున్నా. మీ బట్టలూడదీస్తా.మీ యూనిఫాం తీస్తా. ఉద్యోగాలు లేకుండా చేస్తా.ఎల్లకాలం చంద్రబాబు పాలనే సాగదు.ప్రతీ పనికి వడ్డీతో సహా లెక్కేసి బజార్లో దోషిగా నిలబెడతానని జగన్ కాంట్రవర్సీ కామెంట్లు చేశారు.

## పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

### మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు

**కడప:** పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ-డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ-డీపీ ఇన్ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక -టె-ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక -టె-ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్ధాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ-డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు-న్నారు.

## వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

### 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు



**అమరావతి:** సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్నారు. ఏ-5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు-, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.


## పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము

**లిస్బన్,(క్రైమ్ మిర్రర్):** పోర్చుగల్- భారత్ ద్వైపాక్షిక సంబంధాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పోర్చుగల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా సోమవారం సాయంత్రం లిస్బన్‌లోని పలాసియో డా అజుడాలో విందు ఏర్పాటు-చేశారు. ఈ విందుకు ద్రౌపది ముర్ము మాజరయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. ఈ సందర్భంగా 'పోర్చుగల్ - భారత్ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు విభిన్న రంగాలలో సహకరించుకుంటూ డైనమిక్ భాగస్వామంగా పరిణామం చెందేందుకు దృఢంగా ఉన్నాయి అని ముర్ము నొక్కి చెప్పారు.



సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 8-4-2025

# కొత్త రాజకీయాలు చేద్దాం రండి: ఆదివాసీపార్టీ




చింతపల్లి అస్త్రం ప్రతినిధి : సరికొత్త రాజకీయాలు చేద్దాం రండని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పిలుపునిచ్చారు.గతం నుండి నేటి వరకు రకరకాల రాజకీయ పార్టీలలో రకరకాల రాజకీయాలు చేసామని,అలాంటి రాజకీయాలను స్వస్తి చెప్పి సరికొత్తగా మన కోసం మనం రాజకీయం చేద్దామని,ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అని పెద్దలు ఊరికే అనలేదని,ఇప్పటివరకు రకరకాల రాజకీయ పార్టీలను,రకరకాల నాయకులను చూసాం.కుటుంబ పార్టీలను చూసి,కుల పార్టీలను చూసాం,మత పార్టీలను చూసాం కానీ ఏ పార్టీ కూడా ఆదివాసీ జాతి కోసం పనిచేయడం లేదన్నది జగమెరిగిన సత్యం.ఇప్పటి వరకు ఒక ఎత్తు అయితే ఇప్పటి నుండి మరొక ఎత్తని,ఆదివాసీలం సొంతంగా రాజకీయాలు చేయాల్సిందే.

ఆదివాసీలం ఆత్మ గౌరవంతో రాజకీయాలు చేద్దామని,అసలు ఆదివాసీలుగా రాజకీయాలు ఎందుకు చేయాలని ఆలోచించినప్పుడు ఆదివాసీ జాతిని కాపాడుకునేందుకు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలు,జిఓలు సక్రమంగా అమలు చేయించుకోవడానికి ఆదివాసీలు ఖచ్చితంగా రాజకీయాలు చేయాల్సిందే లేదంటే ఆదివాసీ హక్కులు,చట్టాలు,జిఓలు తుంగలో తొక్కబడతాయని బుద్ధి జీవులందరికి తెలిసిందే.ప్రజాస్వామ్యంలో రాజకీయాలే అత్యున్నతమైనవి.రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే.ఏమైనా చేయొచ్చు,జరగొచ్చు.ఆదివాసేతర పార్టీలు ఆదివాసీ హక్కులు, చట్టాలు,జిఓలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని,కావాలనే హక్కులు, చట్టాలు, జిఓలను అమలు చేయడం లేదు.ఆయా పార్టీలలో ఉన్న ఆదివాసీ నాయకులు కూడా మాట్లాడలేకపోతున్నారు. ఆదివాసీలకు ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీ లేక పోవడంతో ఇన్నాళ్లు ఏదో ఒక పార్టీలో దిక్కు లేక ఉండాల్సిన పరిస్థితి ఉండేది కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేదు, ఆదివాసీలకంటూ ఒక రాజకీయ పార్టీ ఉందని,పూర్తిగా ఆదివాసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలతో కూడిన ఎజెండాతోనే ఆదివాసీ పార్టీ నడుస్తున్నదని,ఆదివాసేతర పార్టీలలో ఉన్న పెద్ద ఆదివాసీ నాయకులమని చెప్పుకొనే వారు కూడా చిన్నబోతున్నారని, ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసినప్పుడు పెద్ద నాయకులు పడిన అవమానం వర్ణనాతీతం, పోనీ ఆ పదవులతో తమ జాతికి ఏమైనా మంచి చేయగలరా అనుకుంటే అది ఏమి లేదు,ఇంకా నష్టం కలిగిస్తున్నారు,గత ప్రభుత్వ హయాంలో ఎస్టీ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే వాల్మీకి బోయలను గిరిజన జాబితాలోకి కలపాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విషయం అందరికీ తెలిసిందే.అసెంబ్లీలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా మాట్లాడలేదు.ఆ పార్టీలో ఉన్న ఆదివాసీ నాయకులకు,కార్యకర్తలకు బాధగా ఉండవచ్చు కానీ చెప్పలేని పరిస్థితి.ఆదివాసేతర పార్టీలో స్వేచ్ఛ లేదు అనడానికి మరో ఉదాహరణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుండి గెలిచిన పాడేరు,అరకు ఇద్దరు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఆదివాసీ జాతి సమస్యలపై అసెంబ్లీలో తమ గళం విప్పడానికి సిద్ధం అయ్యి, అసెంబ్లీ వరకు వెళ్ళిన వారి నాయకుడు జగన్ వెళ్ళవద్దంటే వెళ్ళలేక, ఉండలేక ప్రజల దగ్గర అవమానం పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనేతరులు సంఘాలు పెట్టుకొని పోరాడాలని,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం)వ్యవస్థను తీయించేసానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రగల్భాలు పలికి ఆదివాసీజాతికే కళంకితుడుగా మారారు. అసెంబ్లీలో జిఓ 3 మీద మాట్లాడి శభాష్ అనిపించుకొన్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష ఏజెన్సీలో గిరిజనేతరులకు ఇళ్లు ఇవ్వమని ఛీ అనిపించుకొన్నారు.ఎవరో వ్రాసిచ్చిన స్క్రిప్ట్ ను ఆదివాసీ ప్రజా ప్రతినిధులు చదువుతున్నారని,21వ శతాబ్దంలో కూడా సొంతంగా ఆదివాసీలు మాట్లాడలేరా,ఇలాగైతే ఆదివాసీల పరిస్థితి ఎప్పుడు మారుతుందని,తరాలు మారుతున్న ఆదివాసీల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొడియం శ్రీనివాస్,ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



## పాత చెరువులో ఉపాధి పనులకు భూమి పూజ...

కే కోటపాడు, అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, కింతాడ పంచాయతీ శివారు గంగా భవాని పాలెం లో ఉన్న పాత చెరువులో ఎన్ఆర్ఈజీఎస్ పనుల నిమిత్తం సోమవారం కింతాడ పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నూరు సూర్యనారాయణ పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కింతాడ పంచాయతీలో చెరువు పనులు ప్రారంభించడం శుభ సూచకం అన్నారు. అందరికీ ఉపాధి దొరుకుతుందని, ఈ చెరువు పనులు ద్వారా అందరి కుటుంబాల్లో ఉత్తేజం నెలకుంటుందన్నారు. అలాగే కింతాడ పంచాయతీలో అన్ని చెరువుల్లోనూ తొందర్లోనే పనులు ప్రారంభించి, అందరికీ ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీ బండారు గంగు నాయుడు, మేట్లు కుబిరెడ్డి లీలావతి, కుబిరెడ్డి రాములమ్మ, కింతాడలో ఉన్న ఉపాధి కూలీలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా

### అరకు ఎంపీగుమ్మ తనూజరాణి



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు పార్లమెంట్ పరిధి ప్రజానీకానికి అధికారులకు వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అరుకు పార్లమెంటు సభ్యురాలు (ఎంపీ)గుమ్మ తనూజరాణి భారత పార్లమెంటు సమావేశాలు ముగించుకుని తిరుగు పయనమై నేటి నుండి పాడేరులోని తమ నివాస కార్యాలయంలో అరుకు పార్లమెంట్ పరిధి ప్రజానీకానికి అధికారులకు వైసిపి పార్టీ నాయకులకు /కార్యకర్తలకు అభిమానులకు వారి సౌకర్య అవసరార్థం అందుబాటులోకి ఉండనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధి పండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

చీడీకాడ అస్త్రం ప్రతినిధి : మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం ప్రారంభోత్సవాలు చేశారు.చీడికాడ మండలం లోజి. కొత్తపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్, సీసీ రోడ్స్ , బైలపూడి గ్రామంలో సీసీ రోడ్స్ , జైతవరం గ్రామంలో సీసీ రోడ్స్ , ఎల్చిపట్నం గ్రామంలో,సీసీ రోడ్స్,ఖండివరం గ్రామంలో, సీసీ రోడ్స్, గోకులం షెడ్, కోనాం పంచాయతీ కొండ్ల కొత్తూరు, కోనాం, గుడివాడ, గుంటి కొత్తూరు గ్రామాల్లో వాటర్ ట్యాంక్స్, సీసీ రోడ్స్, మంచాల గ్రామాల్లో సీసీ రోడ్స్ కు గాను 3కోట్ల 30 లక్షల 33 వేలు రూపాయల, జేజేఎం వాటర్ ట్యాంక్స్ కీ 2 కోట్ల 42 లక్షల 66 వేల రూపాయల పలు అభివృద్ధి కార్యక్రమాలను మాడుగుల నియోజవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పులవెలమ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, మండల అధికారులు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతి నిధి : గర్భిణీలు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టి రెండేళ్ల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై గర్భిణీలు, బాలింతలు, తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 8 నుండి 22వరకు ఆయా సెంటర్లలో నిర్వహించినట్లు ముంచంగిపుట్టు సెక్టార్ సూపర్వైజర్ సి.హెచ్. వరహాలమ్మ తెలిపారు. వెయ్యి రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల అంగన్వాడి సెంటర్ -1 కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు తల్లులు, కిషోర్ బాలికలకు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారం పై అవగాహన కల్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సిహెచ్ వరహాలమ్మ మాట్లాడుతూ ఒక మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరాల నుండే వరకు మధ్య ఉన్న కాలం వెయ్యి రోజులని ఈ రోజుల్లో తల్లి బిడ్డకు అందే పోషణ ఆరోగ్య సంరక్షణ బిడ్డ జీవితకాలం ప్రభావం ఉంటుందన్నారు. కాబట్టి ఈ వెయ్యి రోజులు చాలా ముఖ్యమన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు సరైన పోషణ లేకపోతే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో లేదా పోషకాహార లోపంతో పుట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ సరిగ్గా లేకపోతే వాళ్ల రక్తహీనతకు పోషకాహార లోపానికి గురై కావటం వల్ల పెద్దయిన తర్వాత అధిక రక్తపోటు మధుమేహం జీవక్రియలకు గుండెకు సంబంధించిన జబ్బులు రావడం ఎక్కువగా అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా గర్భవతులు ప్రతిరోజు ఆకుకూరలు పసుపు నారింజరంగు కూరగాయలు మరియు పండ్లు ఎక్కువగా



తీసుకోవాలన్నారు. పాలు మరియు గుడ్లు వారంలో వీలైనంత ఎక్కువసార్లు లేదా కనీసం ఆరుసార్లు అయినా తీసుకోవాలన్నారు. అధికంగా చిరుధాన్యాలు, పోషక విలువలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భవతుల కోసం ఉద్దేశించి అందించిన అదనపు ఆహారాన్ని కేవలం గర్భిణీలు మాత్రమే తీసుకోవాలని ఇంటికి తీసుకు వెళ్లరాదని వారు సూచించారు. మద్యం పొగాకు వంటి ఆరోగ్యానికి హానికరం కలిగించే వంటి వాటిని అస్సలు తీసుకోకూడదని సూచించారు. గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకోకపోవడం వలన తల్లి రక్తహీనతకు గురవుతారని అదేవిధంగా కాన్పు సమయంలో అధిక రక్తస్రావం జరగవచ్చునని కాన్పు కష్టమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు నెలలు నిండకముందే ప్రసవాలు జరగవచ్చునని తక్కువ బరువుతో పిల్లలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు పుట్టిన పిల్లల్లో శారీరక మానసిక పెరుగుదల లోపించవచ్చని ఆ సమయంలో తల్లి బిడ్డ మరణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గర్భిణీలు వారికి నిర్దేశించిన సమయంలో ఆసుపత్రికి వెళ్లి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అదేవిధంగా వ్యాధినిరోధక టీకాలను సైతం తప్పనిసరిగా క్రమం తప్పకుండా వేసుకోవాలని అదేవిధంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలను క్రమం తప్పకుండా వేస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ వరాహలమ్మతో పాటు మహిళా పోలీస్ టీ మాధవి లత, ముంచంగిపుట్టు సెంటర్-1 అంగన్వాడీ టీచర్ డి. సుజాత (సూర్యలక్ష్మి), తల్లులు అంబిడి. మమత తో పాటు కిషోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి : ముంచంగిపుట్టు మండలం తాహసిల్దార్ కార్యాలయంలో వీ ఆర్ ఏల సమస్య పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డీ టీ దన్నుకి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ ఉపాధ్యక్షులు పి భీమరాజు సిఐటియు కార్యదర్శి కే శంకర్రావు మాట్లాడుతూతెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వీఆర్ఏ లపై అదనపు భారం మోపిందనీ, నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు ఇసుక రాంపులు, రైస్ మిల్లు డ్యూటీలు వెంటనే నిలుపుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నట్టు నామిని లతో సహా వీఆర్ఏలకు అందరికీ పే స్కేల్ జీతాలు చెల్లించాలి, గతంలో వైసీపీ పాలనలో రికవరీ చేసిన డి ఏ నగదు తిరిగి చెల్లించాలి, వీఆర్ఏల ప్రమోషన్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఆధారంగా ప్రమోషన్ అమలు చేయాలి, ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్,పోస్టులను అర్హులు బట్టి వీఆర్ఏలతో భర్తీ చేయాలి, ఏ విధమైన భద్రత రక్షణ సౌకర్యాలు కల్పించట్లేదు, టి ఏ డి ఏ లు కూడా చెల్లించడం లేదు దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా చిదిగిపోతున్నారు, కావున చట్టపరమైన అదనపు పని భారం నుండి వీఆర్ఏలను మినయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్యామ్,లోయిదాస్, పరశురాం పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా



## గంజాయి కన్నా తృనాధాన్యాలు మిన్న

### వ్యవసాయ శాఖ అధికారిని ఉమాదేవి

కొయ్యురు : అస్త్రం ప్రతినిధి : కొయ్యూరు మండలం, నల్లగొండ పంచాయతీ నందు గల బోయవుట గ్రామం నందు గంజాయి సాగు నిర్మూలన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు గంజాయి సాగు రవాణా చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని గంజాయి సాగు మరియు రవాణాకు పాల్పడితే శిక్షార్హులు అని చెప్పడం జరిగింది. అదేవిధంగా గంజాయి పంట వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ పంటకు ప్రత్యమ్నాయంగా సాంప్రదాయ పంటలైనటువంటి చోడు మరియు సామ వంటి పంటలను సాగు




చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో విహెచ్ఏ హరి పాల్గొన్నారు. రైతులు సాగునీటిబోరు కొట్టించేందుకు అవకాశం కల్పించవలసిందిగా వ్యవసాయ అధికారిని కోరారు.

# చెరువుగట్టు పై సిరంజీలు, ఆయింట్మెంట్, మాత్రలు?

## లక్షలాది రూపాయల దుర్వినియోగం,?


## స్పందించని యంత్రాంగం?

**చోడవరం అస్త్రం ప్రతినిధి/ ఉత్తరాంధ్ర బ్యూరో :** ప్రజారోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం కారణంగా సిబ్బంది నిర్లక్ష్యం పుణ్యమా అని విలువైన మందులు పరీక్ష కిట్లు చెత్తకుప్పల్లో ,చెరువుగట్టులపై దర్శనమిస్తున్నాయి. ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించకుండా మందులు , సిరంజీ లు, టానిక్ లు, ఆయింట్మెంట్లు, టీబీ పరీక్ష కిట్ లు చెత్త కుప్పల్లో, చెరువు గట్టుపై పారవేసిన ఘటన అనకాపల్లి జిల్లా చోడవరం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే గల పార్కులో ఒక మూలన ఆసుపత్రిలో వినియోగించాల్సిన మందులు తీపి పరీక్ష కిట్ లు పారబోసి తగలబెట్టిన సంఘటన మంగళవారం విలేకరుల కంటబడింది. పార్కులో కూర్చున్న విలేకరులకు ఆస్పత్రి నుండి చెత్తను పారవేస్తున్న దృశ్యం కంటపడగా ఆ మూలకు వెళ్లి పరీక్షించగా టీబీ పరీక్ష చేసేందుకు వినియోగించాల్సిన అత్యాధునిక (చిప్-ఆధారిత రియల్ టైమ్ పి సి ఆర్ పరీక్ష) పరీక్షా పరికరాలు తగులబెట్టి ఉన్న దృశ్యం వెలుగు చూసింది. దీంతో విలేకరులను వాటిని పరిశీలించగా కాలం చెల్లినవి కొన్ని ఉండగా ఈ ఏడాది డిసెంబర్ వరకు ఉపయోగించాల్సిన పరీక్షా కిట్లు కొన్ని పారవేసి ఉన్న దృశ్యం వెలుగు చూసింది. ఈ సంఘటనపై విలేకరులు ఫోటోలు తీస్తుండగా పార్కుకు చేరిన ఆటో డ్రైవర్లు ఇక్కడే కాదు తామర చెరువు గట్టుకు వెళ్లి చూడండి అని చెప్పడంతో విలేకరుల బృందం తామర చెరువు గట్టుకు వెళ్లి పరిశీలించగా ఇంజక్షన్ చేసేందుకు ఉపయోగించాల్సిన సిరంజీలు, మాత్రలు, టానిక్ సీసాలు, ఆయింట్మెంట్లు ప్యాకెట్ల కొలది దర్శనమిచ్చాయి. వాటిని పరిశీలించగా ప్రభుత్వం ఆసుపత్రులకు ఉచితంగా సరఫరా చేసినవే పారవేసి ఉండటం కనిపించింది. తామర చెరువు గట్టున నాలుగైదు చోట్ల ప్రభుత్వ ఆసుపత్రికి సర్ఫరం జరిగిన మందులు ఇంజక్షన్లు సి రంజీలు కుప్పలు కుప్పలుగా దర్శమిచ్చాయి. ప్రభుత్వం ప్రజలకు వైద్యం అందించాలని కోట్లాది రూపాయలు కేటాయిస్తూ









మందులు సరఫరా చేస్తుంటే ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ మందులు కాలం చెల్లడంతో వాటిని బయట పారబోస్తున్నారు. టీవీ పరీక్ష కిట్లు ఒక్కొక్కటి బయట మార్కెట్లో 2500 కు విక్రయిస్తున్నారు. అటువంటి పరీక్ష కిట్లు సుమారు 500 వరకు తగలబెట్టడం బయట పారబోయడం చూస్తుంటే వైద్య సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది. ఇదే కాకుండా ఆసుపత్రిలో చికిత్స చేసి ఇంజక్షన్లు చేస్తే వాటిని ఒక ఏజెన్సీకి అప్పగిస్తే ఏజెన్సీ వాటిని తరలించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వీర్యం చేస్తుంటారు. కానీ చోడవరం వైద్య కేంద్ర సిబ్బంది నిర్లక్ష్యంగా ఇంజక్షన్ సూదులను సీసాలను మందులను తామరచెరువు గట్టుపై పడేయడం చూస్తుంటే వైద్య సిబ్బంది ప్రజారోగ్యంపై ఎంత దృష్టి సారిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఈ మందులు పారబోయడం ఆసుపత్రి సూపరిండెంట్ కు తెలిసి జరుగుతుందా తెలియకుండా జరుగుతుందా అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది. ఆసుపత్రికి వెళ్లిన రోగులు రెండు మాత్రలు అధికంగా ఇవ్వమంటే కసురుకునే సిబ్బంది వాటిని మిగిల్చి కాలం చెల్లదీసి ఆరుబయట పారేయడం చూస్తుంటే ప్రభుత్వ నిధులు ఎంత దుర్వినియోగం అవుతున్నాయి ఇట్టే అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరములో ఉన్న చోడవరం మండల కేంద్రంలో ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే మారుమూల ప్రాంతాల్లో వైద్య కేంద్రంలో పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.విలువైన మందులు చెత్తకుప్పల పాలు!

## ఆటో స్టాండ్ తొలగించడం భావ్యం కాదు



ఆటో డ్రైవర్ల నిరసన

కే కోటపాడు అస్త్రం ప్రతినిధి : 20 ఏళ్లుగా ఉన్న ఆటో స్టాండ్ ను తొలగించడం భావ్యం కాదని ఆటో డ్రైవర్ల యూనియన్ ఆందోళన చేపట్టింది. మండలంలోని ఆనందపురంలో సుమారు 20 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ కొనసాగుతుందని డ్రైవర్లు ఆటోలను అక్కడ నిలిపి ప్రాణికుల కోసం చూసేవారని, ఆటో స్టాండ్ లో ఆటోలను నిలిపి విశ్రాంతి పొందే వారిని, ఆటోలే జీవనాధారంగా భావించే ఆటో డ్రైవర్లకు విశ్రాంతి కల్పించే ఆటో స్టాండ్ ను ప్రస్తుతం ఖాళీ చేయించి కూరగాయల వ్యాపారులకు ఇవ్వడం భావ్యం కాదని ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. అధికారుల స్పందించి రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆటో స్టాండ్ ను యధావిధిగా కొనసాగించాలని వారు ఈ సందర్భంగా కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేయడానికి అయినా వెనకాడ మని వారు హెచ్చరించారు.

## కొవ్వూరు కోర్టులో గురువారంజాతీయ లోక్ అదాలత్

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు రాష్ట్ర మరియు జిల్లా న్యా య దికార సేవ సంస్థల సూచనల మేరకు 10-5-2025 న కొవ్వూరు కోర్ట్ ప్రాంగణం లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తూ నట్లు గౌరవ చైర్మన్ మరియు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం .అను రాధ తెలియ జేశారు .జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకొని విలువైన సమయం డబ్బు ఆదా చేసుకోవాలని ఈజాతీయ లోక్ అదాలత్ లో కోర్ట్ ల లో పెండింగ్ లో వున్నా రాజీ పడు సివిల్ మరియు క్రిమినల్ కేసులు .కుటుంబ తగాదా కేసులు భార్య భర్తల భరణం కేసులు డొమెస్టిక్ వయో లెన్స్ కేసులు మోటారు వాహనాల ఆక్సిడెంట్ కేసులు బ్యాంకు బాకియి కేసులు ప్రామిసరీ నోట్ కేసులు అలాగే ప్రీ లిటిగేషన్ కేసులు టెలిఫోన్ బకాయికేసులురాజీచేసుకోవచ్చని తెలిపారు .



## జాతీయ ఆరోగ్య మిషన్ పథకంపై అవగాహన సదస్సు



పాచిపెంట అస్త్రం ప్రతినిధి: జాతీయ ఆరోగ్య మిషన్ ఏర్పడి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆశా వర్కర్లు సిహెచ్ డబ్ల్యూ సాధించిన విజయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు పైన జిల్లా సదస్సు జరుగుతుందని ఈ సదస్సుకు ఆశ వర్కర్స్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు కదలి రావాలని ఆశా వర్కర్స్ యూనియన్ గురు నాయుడు కోరారు. పాచిపెంట పీహెచ్సీ నాయకులు పి. నాగవేణి, నిర్మల. జి మంజుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సదస్సు విజయవంతం కోసం ఈనెల 15న ఉదయం 10 గంటలకు పార్వతీపురం చర్చి సెంటర్ వద్ద కళ్యాణ మండపం వద్ద జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి శ్రామిక మహిళ గౌరవ అధ్యక్షులు ఆస వర్కర్స్ యూనియన్ నాయకులు వి ఇందిరా. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై మన్మధరావు. అధ్యక్షులు రమణారావు గౌరీశ్వరి శివాని పాల్గొంటారు మన ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు అందరు కూడా కదిలి సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా. సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు అనేక పోరాటాల ఫలితంగా ఎన్నో హక్కులు సాధించుకున్నారని ఇంకా యూనియన్ నిర్ణయించిన కర్తవ్యాలను పూర్తిస్థాయిలో అమలు చేసి భవిష్యత్తులో ప్రభుత్వం మన సమస్యలు పరిష్కారం చేసే వరకు ఐక్యంగా యూనియన్ పరంగా పోరాడాలని. 400 నుండి 4000 వరకు గౌరవ వేతనం పెంచుకున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను అభినందించారు అలాగే నాలుగు వందలు పారితోషంగా ఉన్నటువంటి ఆశ వర్కర్లకు వేతనం 10000 వరకు పెంచుకున్న సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ని ఆశలుగా మార్చి కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సదస్సులో అనేక కర్తవ్యాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు.